## కోతుల దాడిలో ఒకరికి తీవ్ర గాయాలు

కృష్ణకాలనీ, అక్టోబర్ 7 : కోతుల దాడిలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని కృష్ణకాలనీకి చెందిన రిటైర్డ్ సింగరేణి కార్మికుడు పాకిపెల్లి నర్సింగ్‌కు శనివారం తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం ఉదయం నిద్ర లేచి తన కాలకృత్యాలు తీర్చుకుంటున్న క్రమంలో ఒక్కసారిగా కోతుల గుంపు వచ్చి నర్సింగ్‌పై దాడి చేశాయి. దీంతో ఆయన కాలితొడకు తీవ్ర గాయమైంది. వెంటనే కుటుంబ సభ్యులు ఫస్ట్ ఎయిడ్ చేసి, మెరుగైనా చికిత్సం కోసం ఆస్పత్రికి తరలించారు.

# చివరి మజిలీ సాఫీగా..

- భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చేరిన ఐదు వైకుంఠ రథాలు
- సీడీఎఫ్ నిధుల నుంచి తెప్పించిన ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- ఇప్పటికే పట్టణంలో రెండు, జిల్లాలో 19 వాహనాలు
- త్వరలో ప్రారంభోత్సవం
- ఆయా మండలాలకు కేటాయింపు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



ప్రారంభానికి సిద్ధంగా ఉన్న వైకుంఠ రథాలు

జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 7(నమస్తే తెలంగాణ) : మరణించిన తర్వాత మనిషి అంత్యక్రియలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా జరిపేందుకు ప్రభుత్వం వైకుంఠ రథాలను అందించింది. మృతదేహాలను ఖననం చేసేందుకు స్థలాలు లేక ఇబ్బందులు పడే రోజులు పోయాయి. గ్రామగ్రామాన ప్రభుత్వం ప్రత్యేకంగా వైకుంఠధామాలను నిర్మించింది. అన్ని సౌకర్యాలు కల్పించింది. కాగా, మృతదేహాన్ని పాడెపై ఎత్తుకుని తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహించడం ఇబ్బందిగా మారడంతో ప్రతి గ్రామ పంచాయతీకి వైకుంఠ రథాలను అందజేస్తుంది. ఇప్పటికే జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 19 వైకుంఠ రథాలు ఉండగా తాజాగా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రత్యేకంగా తన నియోజకవర్గ అభివృద్ధి నిధుల(సీడీఎఫ్) నుంచి మరో ఐదు రథాలను కొనుగోలు చేశారు. వాటిని రేపోమాపో ప్రారంభించి భూపాలపల్లి నియోజకవర్గంలోని ఆయా మండలకేంద్రాలకు పంపించనున్నారు. పట్టణంలో ఇప్పటికే రెండు రథాలు ఉన్నాయి. ఇందులో ఒకటి మున్సిపాలిటీ నుంచి కొనుగోలు చేయగా మరొకటి ఎమ్మెల్యే గండ్ర తన నిధుల నుంచి కొనుగోలు చేశారు. అంత్యక్రియలకు వైకుంఠ రథాలు అందుబాటులో ఉంచడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**మండలాల వారీగా..**

మృతుడి ఇంటి నుంచి వైకుంఠధామం వరకు మృత దేహాలను చేర్చి అంత్యక్రియలు నిర్వహించేందుకు వైకుంఠ రథాలను మండలాల వారీగా కేటాయించింది. 11 మండలాల్లో 19 వైకుంఠ రథాలు సేవలందిస్తు న్నాయి. ప్రస్తుతం ఎమ్మెల్యే రమణారెడ్డి మరో ఐదు వైకుంఠ రథాలను తన నిధుల నుంచి కొనుగోలు చేశారు. ప్రస్తుతం ఇవి కలెక్టరేట్‌లో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయి.

### దేశంలో ఎక్కడా లేదు : ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



మనిషి మరణించిన తర్వాత అంతిమ సంస్కారాలు తెలంగాణలో గౌరవంగా కొనసాగుతున్నాయి. సీఎం కేసీఆర్ తెలంగాణలోని ప్రతి గ్రామంలో వైకుంఠధామాలు నిర్మించి అన్ని రకాల సౌకర్యాలు కల్పించారు. అంతేకాకుండా మృతదేహాలను తరలించేందుకు ప్రత్యేకంగా వైకుంఠ రథాలను అందిస్తున్నారు. నేను ఇప్పటికే మున్సిపాలిటీకి ఎమ్మెల్యే నిధుల నుంచి ఒక వైకుంఠ రథాన్ని అందించాను. మరో వైకుంఠరథాన్ని మున్సిపల్ పాలకవర్గం కొనుగోలు చేసింది. అలాగే నియోజకవర్గంలోని మిగతా మండలాల కోసం మరో ఐదు వైకుంఠ రథాలను నా నిధుల నుంచి కొనుగోలు చేశాను. త్వరలోనే వాటిని గ్రామాలకు పంపిస్తాను. దేశంలో ఏ రాష్ట్రంలో వైకుంఠ రథాలు, వైకుంఠధామాలు లేవు. మృతుల అంతిమ సంస్కారాలకు ఇలాంటి గౌరవం దేశంలో ఎక్కడా లేదు.

**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

**సైనసైటీస్ సతాయిస్తుందా..**

★నిరంతరం ముక్కు కారడం, తలనొప్పి, తుమ్ములు రావడం, స్వాసాడక పోవడం ఉంటే సంప్ర: డా.పాపిశెట్టి శ్రీధర్, హోమియో ఫిజీషియన్, హన్మకొండ బస్టాండ్ దగ్గర, బాలసముద్రం రోడ్, ఫైర్‌స్టేషన్ ఎదురుగా, HNK. సెల్: 9959638214. NTW-315035

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455. NTW-315036

**RENT**

★వరంగల్ బీటుబజార్ అయ్యగారి దొడ్డి ఎదురు గల్లీలో గ్రౌండ్ ఫ్లోర్‌లో 2,000 Sft. గలది. కిరాయికి ఇవ్వబడును. ఆఫీసులకు, షాపులకు, గోదాములకు అనువైనది. సంప్ర: 9700386212. NTW-321567

**PLOT FOR SALE**



★హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999. NT-318030

★మేడ్చల్ కల్లకల్, కండ్లకోయ IT పార్క్ దగ్గర 28 ఎ. HMDA/ RERA అప్రూవ్డ్, గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో 183– 300 చ||గ||ల ప్లాట్స్, గ|| 19,999/– బ్యాంక్ లోన్. ఫోన్: 7799881102 / 03. NT-1932

**HOUSE FOR SALE**

★Near Water Tank, Nakkalagutta (Prime Location), Hanamkonda. 427 Sq.Yards House for Sale, Cont: 7731060830, 7036843690. NTW-00

**WANTED**

★Wanted Pharmacy Manager, HR Manager, Maintenance (MEP) Manager, Front Office Executive, Financial Counsellor for reputed Warangal Hospital. Cont: 7337313271, 9949499959. NTW-00

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15–22 వేలు. ఏజెంట్లకు 5000/– కమీషన్. ఫోన్: 9281452833, 9281452844. NT-320501

★RRR కు దగ్గరలో DTCP Approved Layout @ 4999/-. Company లో పనిచేయుటకు Marketing Directors Part Time/ Full Time, Salaried Free-lancers కావలెను. Cont: 8712379382, 9391665516. NT-318390

★Wanted ITI/Diploma Candidates (0-3 Yrs Exp.) in Volty Nxt Energy. IDA Kukatpally, Hyderabad. Ph: 9030307382, 9701404676. NT-318339

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
| --- | --- |
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565



ఈడీ రవీందర్‌రెడ్డితో కలిసి మ్యాప్‌ను పరిశీలిస్తున్న రెడ్కో చైర్మన్ సతీశ్‌రెడ్డి

## గొలుసుకట్టు చెరువులకు దేవాదుల నీరు

**రాష్ట్ర రెడ్కో చైర్మన్ ఏరువ సతీశ్‌రెడ్డి**

ములుగురూరల్, అక్టోబర్ 7 : ములుగు మండలంలోని గొలుసుకట్టు చెరువులను దేవాదుల నీటితో నింపనున్నట్లు రాష్ట్ర రెడ్కో చైర్మన్ ఏరువ సతీశ్‌రెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం ఆయన పాకాలకు వెళ్లే పొట్లాపూర్ శివారులోని మొర్రాయ్‌కుంట చెరువును ఇరిగేషన్ డీఈ రవీందర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పొట్లాపూర్, పత్తిపల్లి, దేవగిరిపట్నం, చింతలపల్లి, అన్నంపల్లి, జంగాలపల్లి గ్రామాల్లోని 4వేల ఎకరాల పంట భూములకు సాగు నీరు త్వరలో అందించనున్నట్లు తెలిపారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. ములుగు మండలానికి సైతం దేవాదుల పైప్‌లైన్ ప్రాజెక్టు నుంచి గొలుసు కట్టు చెరువులకు నీరు అందించనున్నట్లు తెలిపారు. దీని ద్వారా మండలంలోని 4వేల ఎకరాలకు సరిపడా సాగు నీరు అందనున్నదని పేర్కొన్నారు. ఆయన వెంట పత్తిపల్లి ఎంపీటీసీ నూనవత్ మహేష్‌నాయక్, పొట్లాపూర్ మాజీ సర్పంచ్ అంకిరెడ్డి, నాయకులు భూక్యా మురళి, వెల్పూరి సత్యనారాయణరావు, ఆయా గ్రామాల రైతులు ఉన్నారు.

## మంత్రి కేటీఆర్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

**భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా**

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 7 : రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ జిల్లా పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ భవేశ్‌మిశ్రా తెలిపారు. శనివారం ఆయన సమీకృత కలెక్టరేట్‌ను సందర్శించి మంత్రి కేటీఆర్ పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. సోమవారం ఉదయం హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా భూపాలపల్లికి చేరుకుంటారని, అనంతరం కలెక్టరేట్, జిల్లా పోలీస్ కార్యాలయాలను ప్రారంభిస్తారన్నారు. రెండో విడుత డబుల్ బెడ్ రూమ్, దళితబంధు, గృహలక్ష్మి లబ్ధిదారులకు మంత్రి మంజూరు పత్రాలను అందజేస్తారన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి

- పోలింగ్ కేంద్రాల్లో వసతులు పూర్తి చేయాలి
- ఏఈఆర్వో, ఎక్సైజ్ అధికారుల సమావేశంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి

ములుగుటౌన్, అక్టోబర్ 7 : ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో ఎన్నికల నిర్వహణపై ఏఈఆర్వో, ఎక్సైజ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్తు, టాయిలెట్లు, మంచినీరు, ఫర్నిచర్, వసతులు పూర్తయ్యేలా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అక్రమంగా మద్యం తరలింపు, గుడుంబా తయారీ, బెల్ట్ షాపులు నడిపిన వారిపై కేసు నమోదు చేయాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల విధుల్లో ఉండే సిబ్బంది అందరూ కమిషన్ ఆధీనంలో పని చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. నోటిఫికేషన్ వెలువడిన వెంటనే ప్రవర్తన నియమావళి అమల్లోకి వస్తుందని తెలిపారు. ఎన్నికల అధికారులు ఎన్నికల మార్గదర్శకాలను సంపూర్ణంగా అధ్యయనం చేసి ఎన్నికల రిపోర్టులు సకాలంలో సమర్పించేలా పనితీరు పెంపొందించుకోవాలని సూచించారు. సమావేశంలో ఆర్డీవో కే సత్యపాల్‌రెడ్డి, డీపీవో వెంకయ్య, ఎక్సైజ్ అధికారులు లింగాచారి, సుధీర్‌కుమార్, ఏఈ ఆర్వోలు విజయభాస్కర్, సలీం, రాజ్‌కుమార్, రవీందర్, సంధ్యారాణి, శివకుమార్, రమాదేవి, వీరస్వామి, రాము, ఎలక్షన్ సూపరింటెండెంట్ సమ్మయ్య, డీటీలు విజయ్‌కుమార్, అనిస్ ఫాతిమా, ఈడీఎం దేవేందర్ పాల్గొన్నారు.



ఏఈఆర్వో, ఎక్సైజ్ అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి